క్లుప్తంగా

రాష్ట్రస్థాయి యోగా పోటీలకు కుప్పం విద్యార్థిని ఎంపిక


పీఈటీ లోకనాథంతో ఝాన్సీ

కుప్పం రూరల్: కుప్పం మండలం కొత్తయిండ్లు ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఝాన్సీ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ యోగా పోటీలకు ఎంపికైందని ప్రధానోపాధ్యాయుడు మార్కొండనాయుడు తెలిపారు. ఝాన్సీ ఈ నెల 28న తూర్పుగోదావరి జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనున్నట్లు చెప్పారు. ఝాన్సీ, వ్యాయామోపాధ్యాయుడు లోకనాథంను ఉపాధ్యాయులు అభినందించారు.

కమ్మనపల్లె గురుకుల పాఠశాల నుంచి జ్ఞాన కుష్మిత..


జ్ఞానకుష్మితను అభినందిస్తున్న టీచర్లు

బైరెడ్డిపల్లె: మండలంలోని కమ్మనపల్లె గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న జ్ఞాన కుష్మిత రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు ఎంపికైందని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ శోభ తెలిపారు. శ్రీకాళహస్తిలో ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి యోగా పోటీలలో జ్ఞానకుష్మిత ప్రతిభ చాటిందని, ఈనెల 28న పశ్చిమ గోదావరిలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో కుష్మిత పాల్గొంటుందన్నారు. ఉపాధ్యాయులు అభినందించారు.

ఉద్యోగోన్నతి పొందిన వీఆర్వోకు సన్మానం

పలమనేరు: పట్టణంలోని పాతపేట-1 సచివాలయ వీఆర్వో హనుమంతస్వామి సీనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగోన్నతిపై బదిలీ అయ్యారు. ఆయనకు వార్డు కౌన్సిలర్లు శ్యామ్ సుందర్, రాజేష్ సచివాలయ సిబ్బంది గురువారం వీడ్కోలు సన్మానం చేశారు. ఆయన సేవలను ప్రస్తుతించారు.

రేషన్ బియ్యం స్వాధీనం


స్వాధీనం చేసుకున్న బియ్యం

రామకుప్పం: మండలంలోని ఆరిమానుపెంట సరిహద్దులో అక్రమంగా కర్ణాటక రాష్ట్రానికి తరలించడానికి నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని తిరుపతి విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు 33 బస్తాల బియ్యం స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు రామకుప్పం పోలీసులు తెలిపారు.

16న మండల సమావేశం

రొంపిచెర్ల: ఈ నెల 16న సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వ సభ్య సమావేశం ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రాజేంద్ర గురువారం తెలిపారు. ఎంపీటీసీలు, సర్పంచులు, అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని కోరారు.

నేడు పీవీకేఎన్‌లో జాబ్‌మేళా

చిత్తూరు కలెక్టరేట్: పీవీకేఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ జీవనజ్యోతి తెలిపారు. ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డీఎస్‌డీవో గుణశేఖర్ ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ జాబ్‌మేళాలో పలు ప్రఖ్యాత కంపెనీలు పాల్గొంటాయని చెప్పారు. ఐటీఐ, ఏదైనా డిగ్రీ పాస్, ఫెయిల్ అయిన అభ్యర్థులు పాల్గొనవచ్చన్నారు. పురుష, స్త్రీ అభ్యర్థులకు 18 ఏళ్ల నుంచి 30 ఏళ్ల వయసు ఉండాలని చెప్పారు.

● ఈరోజు

ఎమ్మెల్యే పర్యటన

పలమనేరు: పలమనేరు మండలంలో స్థానిక ఎమ్మెల్యే వెంకటేగౌడ శుక్రవారం పర్యటించనున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయం గురువారం ఓ ప్రకటనలో తెలిపింది. ఉదయం 10 గంటలకు టి.వడ్డూరు, 12 గంటలకు పెంగరగుంట, ఒంటిగంటకు సముద్రపల్లె, మధ్యాహ్నం 3 గంటలకు దొడ్డిపల్లె, 4 గంటలకు కూర్మాయిలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభించనున్నట్టు తెలియజేసింది.

జగనన్నకు చెబుదాం

గుడుపల్లె: జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని శుక్రవారం స్థానిక రాళ్లగంగమాంబ ఆలయ ఆవరణంలో ఉదయం 9 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఈవోపీఆర్‌డీ శంకర్ తెలిపారు. చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్ హాజరవుతారని, ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తామన్నారు. ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సామాజిక తనిఖీ బహిరంగ సభ

చౌడేపల్లె: మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ బహిరంగ సభ నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ సుధాకర్ తెలిపారు. ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, ఉపాధి సిబ్బంది హాజరు కావాలన్నారు.

రూ. 5.17 కోట్లతో అభివృద్ధి పనులు

- పలుచోట్ల ప్రారంభించిన ఎంపీ రెడ్డెప్ప, ఎమ్మెల్యే వెంకటేగౌడ
- సిమెంటు రోడ్లతో కళకళలాడుతున్న పల్లె వీధులు


సీసీ రోడ్డు శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీ రెడ్డెప్ప, ఎమ్మెల్యే వెంకటేగౌడ

గంగవరం: నాలుగు సచివాలయ పరిధిలోని గ్రామాల్లో రూ.5.17 కోట్లతో పనులు పూర్తి చేసుకున్న సీసీ రోడ్లు, మురుగు నీటి కాలువలు, ఇతర నిర్మాణాలను ఎమ్మెల్యే వెంకటేగౌడ, ఎంపీ రెడ్డెప్పతో కలిసి గురువారం ప్రారంభించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు చేయించి, పనులు చేయించడంతో గ్రామాల రూపురేఖలు మారిపోయాయి.

ఎక్కడెక్కడ ఏయే వాటిని ప్రారంభించారంటే..

-కొత్తపల్లె గ్రామ సచివాలయ పరిధిలోని బొమ్మనపల్లె, పాతకీలపట్ల, కొత్తపల్లె నుంచి కెసిపెంటకు వేసిన సీసీ రోడ్లు, కోనపరెడ్డిపల్లె, తెట్టుమిట్ట, కీలపట్ల సచివాలయ పరిధిలోని జరావారిపల్లె, కురప్పల్లె, కీలపట్లలో సీసీ రోడ్లు, కాలువ, గంగవరం సచివాలయ పరిధిలోని డ్రైవర్స్ కాలనీలో సీసీ రోడ్డు, రొంటకుంట్లలో సీసీ డ్రైన్లు, బీడీ కాలనీలో సీసీ రోడ్డు, గంగవరంలో నూతన గ్రామ సచివాలయ భవనాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. లయన్స్ క్లబ్ పక్క వీధితోపాటు ద్వార


సీసీ రోడ్డును రిబ్బన్ కట్ చేసి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

కామాయివీధి, వినాయనగర్, కూర్నిపల్లెలో సీసీ రోడ్లు, మేలుమాయి గ్రామ సచివాలయ పరిధిలోని మబ్బువారిపేటలో నూతన నీటి ట్యాంకు, చిన్నమనాయనిపల్లెలో నీటి ట్యాంకు, మేలుమాయిలో సచివాలయ భవనం, సీసీ రోడ్లను ఎంపీ, ఎమ్మెల్యే ప్రారంభించారు. శిలాఫలకాలను సైతం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ వెంకటరమణ, జెడ్పీటీసీ పార్వతి, సర్పంచులు గిరిరాజారెడ్డి, చంద్రమ్మ, చందన, పార్టీ మండల కన్వీనర్ మోహన్‌రెడ్డి, నాయకులు చంద్రప్ప, శ్రీరాములురెడ్డి, వినోద్‌రెడ్డి, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ


ఆదర్శ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న మీనాక్షి

రొంపిచెర్ల: రొంపిచెర్ల ఆదర్శ పాఠశాలలో జగనన్న గోరు ముద్ద పథకాన్ని ఆదర్శ పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్‌పర్సన్ మీనాక్షి గురువారం తనిఖీ చేశారు. భోజనం నాణ్యత ఎలా ఉందో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఇళ్లలో టీవీలు, సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని, ఉత్తమ ఫలితాలు సాధించాలని ప్రిన్సిపల్ సరళకు సూచించారు. అనంతరం హాస్టల్ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. హాస్టల్ నిర్మాణం పూర్తి చేసి 10 రోజుల్లో అప్పగిస్తామని కాంట్రాక్టర్ బ్రహ్మానందరెడ్డి ఆమెకు చెప్పారు. కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన


సమావేశంలో మాట్లాడుతున్న ద్వారకనాథరెడ్డి

రొంపిచెర్ల: సమాచార హక్కు చట్టాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎస్వీ యూనివర్సిటీ పాలక మండలి మాజీ సభ్యులు చింతల ద్వారకనాథరెడ్డి అన్నారు. రొంపిచెర్ల క్రాస్‌లోని శ్రీ సాయి ద్వారక కళాశాలలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం ప్రతినిధులు మాట్లాడారు. ప్రభుత్వ రంగ సంస్థలలో ఉన్న పూర్తి సమాచారాన్ని ప్రజలకు తెలియజెప్పే ఉద్దేశంతో ప్రభుత్వం సమాచార హక్కు చట్టం-2005ను తీసుకువచ్చిందన్నారు. ప్రజలు సమాచారం కోరిన 30 రోజులలో ఇవ్వాల్సి ఉంటుందన్నారు. అలాగే పిటిషనర్ జీవితం, స్వేచ్ఛకు సంబంధించిన అంశంలో 48 గంటలలో సమాచారాన్ని ఇవ్వాలన్నారు. దీనివలన ఎలాంటి సమాచారమైనా సులువుగా తెలుసుకుని న్యాయం పొందవచ్చన్నారు. సమాచార హక్కు చట్టంపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ తులసీరాం, మండల ప్రజా పరిషత్తు సూపరింటెండెంట్ రెడ్డెప్ప ఆచారి, ఆర్‌టీఐ యూనియన్ ప్రతినిధులు వెంకటేష్, రఘునాథ్, నారాయణస్వామి, రాజన్న, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమాచారహక్కు చట్టంపై అవగాహన


సమావేశంలో మాట్లాడుతున్న సెబ్ సీఐ ఎల్లయ్య

పలమనేరు: ప్రతి ఒక్కరూ సమాచార చట్టంపై అవగాహన పెంపొందించుకోవాలని స్థానిక సెబ్ సీఐ ఎల్లయ్య కోరారు. సమాచారహక్కు చట్టం ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమాచార హక్కు పరిరక్షణ సమితి నిర్వాహకులు మునిరత్నం అధ్యక్షతన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, సమాచారహక్కు చట్టం ప్రజలకు ఒక ఆయుధమని, దీంతో అధికారులకు జవాబుదారీ తనం ఉంటుందని పేర్కొన్నారు. అయితే ఇప్పటికీ సమాచార హక్కు చట్టంపై చాలామందికి అవగాహన లేదని, ఈ విషయంలో స్వచ్ఛంద సంస్థలు ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో సమితి వ్యవస్థాపక అధ్యక్షులు గిరిబాబు, ఎంఈఓ బాలసుందరం, ఆర్ఐ సూర్యప్రకాష్ నాయక్, ఆర్వో రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హుండీ ఆదాయం రూ.5.94 లక్షలు


హుండీ ఆదాయం లెక్కిస్తున్న సభ్యులు

చౌడేపల్లె: సత్యప్రమాణాలకు నిలయమైన రాజనాలబండ వీరాంజనేయస్వామి ఆలయం లో గురువారం నిర్వహించిన హుండీ ఆదాయం లెక్కించారు. 13 నెలలకు సంబంధించి మొత్తం రూ.5.94 లక్షల ఆదాయం సమకూరినట్లు ఈఓ కిరణ్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగరత్న, ఎంపీటీసీ లక్ష్మీనర్సయ్య, వీఆర్వో మల్లికార్జునరెడ్డి, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఈశ్వరయ్య, వెంకటరెడ్డి, మునిరాజ, రెడ్డెప్ప, సుబ్రమణ్యం, సురేంద్ర, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పంటలపై ఏనుగుల దాడి


ఏనుగులు తొక్కివేసిన వరిపంట

రామకుప్పం: మండలంలోని ఎస్.గొల్లపల్లె అటవీ ప్రాంత సమీపంలో సాగులో ఉన్న పంటలపై బుధవారం రాత్రి ఏనుగులు దాడులు చేశాయి. సోమశేఖర్, కృష్ణప్ప,సుబ్రమణ్యంలకు చెందిన వరి పంట, అరటితోటలను తొక్కి నాశనం చేశాయి. తరచూ ఏనుగులు దాడులు చేస్తుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. అటవీ అధికారులు స్పందించి ఏనుగుల దాడులకు అడ్డుకట్ట వేయాలని కోరారు.

జగనన్న ఆరోగ్య సురక్ష..ప్రజారోగ్యానికి రక్ష


వైద్య శిబిరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ భరత్

- ఎమ్మెల్సీ భరత్


వైద్య పరీక్షలకు హాజరైన ప్రజలు

కుప్పం: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజల ఆరోగ్యానికి రక్షగా నిలుస్తోందని ఎమ్మెల్సీ భరత్ అన్నారు. గురువారం కుప్పం మున్సిపాలిటీ 15 వార్డు, మండలంలోని నడుమూరులో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన ఈ శిబిరాలను ప్రారంభించి మాట్లాడారు. ప్రజల చెంతకే ప్రభుత్వం వైద్యసేవలను అందిస్తోందన్నారు. ప్రైవేటు హాస్పిటల్స్, నర్సింగ్ హోమ్స్‌లో వేలాది రూపాయలకు చేసే వైద్య నిర్ధారణ పరీక్షలు జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల్లో ఉచితంగా చేస్తున్నారన్నారు. ఇప్పటి వరకు ఏ ప్రభుత్వమూ అమలు చేయని అద్భుతమైన కార్యక్రమం జగనన్న ఆరోగ్య సురక్ష అని, దీని గురించి ప్రజలకు అవగాహన కల్పించి, ఎక్కువమంది సద్వినియోగం చేసుకునే దిశగా స్థానిక నాయకులు, వైద్యశాఖ, ఇతర శాఖ అధికారులు పనిచేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం


ఆర్థికసాయం అందజేస్తున్న బాబురెడ్డి

రామకుప్పం: రామకుప్పంకు చెందిన వైఎస్సార్ సీపీ సీనియర్ నేత సుబ్బారెడ్డి భార్య మునిరత్నమ్మ గురువారం అనారోగ్యంతో మృతిచెందారు. చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ స్థానిక వైఎస్సార్ సీపీ నేతల ద్వారా రూ.10 వేల ఆర్థిక సాయం చేశారు. మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ విజలాపురం బాబురెడ్డి, ఎంపీపీ సుబ్రమణ్యం, స్థానిక సర్పంచ్ మురళీకృష్ణ మునిరత్నమ్మ భౌతికాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ ప్రచార కార్యదర్శి కేశవరెడ్డి, వార్డు సభ్యుడు ప్రసాద్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ


భూమి పూజ చేస్తున్న అమరనాథ్

వి.కోట: మండలంలోని జవునపల్లెలో జెడ్పీ నిధులతో సీసీ రోడ్డు పనులకు గురువారం జిల్లా సాంఘిక సంక్షేమ, సామాజికసేవ సలహాదారుడు అమరనాథ్ భూమిపూజ చేశారు. ఆయన మాట్లాడుతూ, వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలనలో గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు జోరందుకున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చలపతి, నాయకులు గిరి, సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపిక


మహమ్మద్ అనస్, పల్లవి, రుచిత, చైతన్య

సోమల: రాష్ట్ర స్థాయి అండర్-17 త్రోబాల్ పోటీలకు సోమల, కందూరు ఉన్నత పాఠశాలల విద్యార్థులు ఎంపికయ్యారు.ఉమ్మడి చిత్తూరు జిల్లా జట్టు సెలెక్షన్స్ బుధవారం కుప్పం మండలంలో నిర్వహించారు. అండర్-17 బాలబాలికల జట్టుకు సోమల ఉన్నత పాఠశాలకు చెందిన కె.పల్లవి, డి.మహమ్మద్ అనస్ (10వ తరగతి), కందూరు ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న రుచిత, 10వ తరగతి విద్యార్థి చైతన్య ప్రతిభ చాటి ఎంపికయ్యారని హెచ్ఎంలు తుంగా నాగరాజ, వెంకటరమణారెడ్డి తెలిపారు. త్వరలో అనంతపురం జిల్లాలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీలలో వీరు పాల్గొంటారని ఫిజికల్ డైరెక్టర్లు కరుణానిధి, చిన్నబ్బ తెలిపారు.

చంద్రమాకులపల్లె నుంచి మరో ఇద్దరు..


రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన వంశీకృష్ణ, గాయత్రితో ఉపాధ్యాయులు

పుంగనూరు: మండలంలోని చంద్రమాకులపల్లె జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు గాయత్రి, వంశీకృష్ణ రాష్ట్రస్థాయి అండర్-17 త్రోబాల్ పోటీలకు ఎంపికయ్యారని పీఈటీ మురళీధర్ గురువారం తెలిపారు. జిల్లా స్థాయి పోటీలలో గెలుపొందిన వీరిద్దరూ నంద్యాలలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని చెప్పారు. క్రీడాకారులను హెచ్ఎం శ్రీదేవి, ఉపాధ్యాయులు జ్యోతి, వెంకటరమణారెడ్డి తదితరులు అభినందించారు.

పేదలకు వరం 'ఆరోగ్య సురక్ష'



సదుం: వైద్యశిబిరం ప్రారంభోత్సవంలో తంబళ్లపల్లె ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి. వి.కోట: వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు

సదుం: జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పేదలకు వరం లాంటిదని తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి అన్నారు. ఎర్రాతివారిపల్లెలో ఆరోగ్య సురక్ష శిబిరాన్ని గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రజల దరికే వైద్యసేవలు అందిస్తోందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిబిరంలో 625 మందికి డాక్టర్లు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. డాక్టర్లు గిరీష, చరణ్, సుచిత, మధుమోహన్, నీరజ, సర్పంచ్ కళావతి, ఎల్లప్ప, ఎంపీటీసీ సభ్యురాలు శ్రీలత, జేసీఎస్ మండల కన్వీనర్ ప్రకాష్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, ధనశేఖర్‌రెడ్డి, గిరిధర్‌రెడ్డి, దేవేంద్రరెడ్డి పాల్గొన్నారు.

ఆరడిగుంటలో 265మందికి..

పుంగనూరు: మండలంలోని ఆరడిగుంటలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని మెడికలాఫీసర్ డాక్టర్ సల్మా ఆధ్వర్యంలో నిర్వహించారు. శిబిరాన్ని ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. వైద్యులు సాయికృష్ణ, నిరంజన్, ప్రశాంత్, సృజన, తేజశ్వని, కిరణ్మయి, వైద్య సిబ్బంది మొత్తం 265మందిని పరీక్షించారు. వీరిలో 16మంది మధుమేహం, రక్తపోటు బాధపడుతున్నట్టు గుర్తించారు. కంటి జబ్బులు కలిగిన 70 మందిని, థైరాయిడ్ సమస్య ఉన్న ఇద్దరిని గుర్తించారు. కొందరిని ఆరోగ్యశ్రీ కింద రెఫర్ చేశారు. ఎంపీడీఓ నారాయణ, బోయకొండ చైర్మన్ నాగరాజారెడ్డి, ఏఎంసీ చైర్మన్ అమరనాథరెడ్డి, సర్పంచ్ శంకరప్ప, ఎంపీటీసీ నంజుండప్ప, మండల సచివాలయాల కన్వీనర్ కొత్తపల్లె చెంగారెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు దేశిదొడ్డి ప్రభాకర్‌రెడ్డి, చంద్రారెడ్డి యాదవ్, జయరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దిడ్డివారిపల్లెలో 350 మందికి..

సోమల: మండలంలోని దిడ్డివారిపల్లె సచివాలయ పరిధిలో గురువారం వైద్యాధికారులు బాలాజి, అనురాధ, శ్రీగ్నా, శివప్రతాప్ 350 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఆరుగురిని ఆరోగ్యశ్రీ కింద రెఫర్ చేసినట్లు తెలియజేశారు. తొలుత శిబిరాన్ని ఎంపీపీ ఈశ్వరయ్య, సింగిల్‌విండో చైర్మన్ డాక్టర్ వెంకటేశ్వరరావు, ఏఎంసీ మాజీ చైర్మన్లు అమాస మోహన్, నాగేశ్వరరావు ప్రారంభించి మాట్లాడారు. వైస్ ఎంపీపీ ప్రభాకర, సర్పంచ్ రాజేశ్వరి, ఎంపీటీసీలు సావిత్రమ్మ, వేముల హరినాథ్, ఉప సర్పంచ్ వసంతమ్మ, జేసీఎస్ మండల కన్వీనర్ రాశెట్టి మధు,మాజీ సర్పంచ్ శ్రీరాములు, సచివాలయ కన్వీనర్లు మొగిళప్పగారి శ్రీనివాసులు, యువరాణి, సురేంద్ర, తాతమల్లయ్య, ఈఓపీఆర్డీ లక్ష్మీదేవి పాల్గొన్నారు.

మతుకువారిపల్లెలో 210మందికి..

పులిచెర్ల(కల్లూరు): మండలంలోని మతుకువారిపల్లె సచివాలయంలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో 210మందికి వైద్యపరీక్షలు నిర్వహించి మందులతోపాటు కళ్లద్దాలను పంపిణీ చేశారు. శిబిరాన్ని ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు మురళీధర్ ప్రారంభించి మాట్లాడారు. సర్పంచ్ ప్రతాప్‌రెడ్డి, ఎంపీటీసీ ఉషారాణి, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ నాదమునిరెడ్డి, జిల్లా వైఎస్సార్ సీపీ ఉపాధ్యక్షుడు హేమసుందరరెడ్డి, ముర్వత్‌బాషా, నాగరాజ ప్రసాద్,చంద్రశేఖరరెడ్డి, గోవిందరెడ్డి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

పలమనేరు నియోజకవర్గం

మొరంలో 228మందికి..

పలమనేరు: మండలంలోని మొరంలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో 228మంది రోగులను పరీక్షించారు. వీరిలో మెరుగైన వైద్యం కోసం ఏడుగురిని ఆరోగ్యశ్రీ కింద రెఫర్ చేసినట్లు మండల వైద్యాధికారి అనోహి తెలిపారు. అలాగే 96మందికి ఉచితంగా కళ్లద్దాలను పంపిణీ చేశారు. తహసీల్దార్ కుప్పుస్వామి, వైస్ ఎంపీపీ గజేంద్ర, జెడ్పీటీసీ మల్లిక, సర్పంచ్ విశ్వనాథరెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రంగన్న, నాయకులు రాజారెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, నరసింహారెడ్డి, చిట్టి, వస్రాయగౌడ వైద్యులు, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

256 మందికి వైద్య పరీక్షలు

పెద్దపంజాణి: మండలంలోని పెద్దకాప్పల్లె ఎంపీయూపీ పాఠశాలలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో 256 మందికి వైద్యాధికారులు హేమసాయి, పవన్, మురళీకృష్ణ, నందిని వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. తొలుత శిబిరాన్ని జెడ్పీటీసీ సుష్మకీర్తి ప్రారంభించి మాట్లాడారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన స్టాల్‌ను సందర్శించారు. సర్పంచ్ చంద్రమోహన్, ఎంపీటీసీ పావని, తహసీల్దార్ లోకేశ్వరరావు, ఈఓపీఆర్ఆర్డీ శారదాదేవి, పీఎస్ విశ్వమాలిని, వైస్ సర్పంచ్ ఆంజిరెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి తమ్మిరెడ్డి, పార్టీ నాయకులు రాజారెడ్డి, ఎంఆర్సీ సుధాకర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

దేవదొడ్డిలో 262 మందికి..

బైరెడ్డిపల్లె: మండలంలోని దేవదొడ్డిలో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో 262 మంది రోగులకు వైద్యాధికారులు అపర్ణ, పద్మావతి, గణపతి, విజయ్‌చంద్ర తదితరులు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శిబిరాన్ని ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప ప్రారంభించి మాట్లాడారు. ఎంపీడీఓ రాజేంద్రబాలాజీ, తహసీల్దార్ కుమారస్వామి, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ కార్తిక్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్యం

వి.కోట: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించడమే ప్రభుత్వ లక్ష్యమని జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు అన్నారు. గురువారం మండలంలోని కుంభార్లపల్లెలో ఓగు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ రాజేష్ నాయక్ జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించి రోగులకు వైద్యపరీక్షలు చేశారు. శిబిరంలో వైద్యసేవలను, అంగన్‌వాడీ కార్యకర్తల పౌష్టికాహార స్టాల్స్‌ను జెడ్పీ చైర్మన్ పరిశీలించి మాట్లాడారు. జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజల ఆరోగ్యానికి పూర్తి భరోసా ఇస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ చిట్టిబాబు, సర్పంచ్ శుభాష్, ఎంపీటీసీ మురుగేష్, సింగిల్‌విండో చైర్మన్ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

కుప్పం నియోజకవర్గం

గుడుపల్లె మండలంలో..

గుడుపల్లె: మండలంలోని పోరుగుపల్లెలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో పీహెచ్‌సీ వైద్యులు యశ్వంత్‌రెడ్డి, డిల్‌ఫిన్ తదితరులు 268 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అలాగే, కంటి పరీక్షలు చేసిన వారికి కళ్లద్దాలు అందజేశారు. పౌష్టికాహారం స్టాల్స్ ఏర్పాటు చేసి అంగన్‌వాడీ కార్యకర్తలు అవగాహన కల్పించారు. శిబిరాన్ని జెడ్పీటీసీ సభ్యుడు క్రిష్ణమూర్తి ప్రారంభించారు. రెస్కో చైర్మన్ సోమశంకర్‌రెడ్డి, సర్పంచ్ మీనాక్షి, ఎంపీటీసీ రాజేశ్వరి, నాయకులు అనంతరెడ్డి, పార్టీ అధ్యక్షుడు శివరాజ్ పాల్గొన్నారు.


పుంగనూరు: రోగులను పరీక్షిస్తున్న సల్మా


సోమల: రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ బాలాజి


పులిచెర్ల: మతుకువారిపల్లెలో కళ్లద్దాల పంపిణీ


పలమనేరు: రోగులకు వైద్య పరీక్షల రిపోర్టులు..


పెద్దపంజాణి: రోగిని పరీక్షిస్తున్న వైద్యాధికారి


గుడుపల్లె: కళ్లద్దాలు ఇస్తున్న వైద్యులు